

# దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శం

❑ కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని చెప్పారు. దొడ్డి కొమురయ్య 1927 లో ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించారని చెప్పారు. దొడ్డి కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని, భూమి, భుక్తి, విముక్తి పోరాట ఉద్యమంగా మారడానికి కొమురయ్య ప్రధాన కారణమని చెప్పారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో చూపిన స్ఫూర్తిని కలెక్టర్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కొరకు మహనీయుల చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియచేసేందుకు ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరికి తెలియాలని, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారి స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిరా, కలెక్టరేట్ ఏవో రమాదేవి మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

❑ మున్సిపల్ కమిషనరును ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని




**కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీల పరిధిలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కమిషనరును ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్, పాల్వంచ కమిషనరైన సుజాతకు మంగళవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా వేలాది మంది భక్తులు భద్రాచలం సీతారాముల కల్యాణ మహోత్సవానికి వచ్చి పోతుంటారని, వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర గ్రామాల నుంచి వివిధ పనులపై కొత్తగూడెం జిల్లా కేంద్రానికి, పాల్వంచ పట్టణానికి వచ్చే ప్రజలు తాగునీరు కోసం ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని సూచించారు.

# నేడు భద్రాచలంలో మంత్రి తుమ్మల పర్యటన



**కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం భద్రాచలంలో పర్యటించనున్నారు. శ్రీరామనవమి ఏర్పాట్లు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. సుభాష్ నగర్ వద్ద గోదావరి కరకట్ట విస్తరణ పనులు పరిశీలిస్తారు. అనంతరం మిథిలా కళ్యాణ మండపంలో సీతారాముల కళ్యాణం ఏర్పాట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచల పర్యటన సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో శ్రీ రామ నవమి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు

నవభూమి

జిల్లా అనుబంధం

04 ఏప్రిల్,2025 శుక్రవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


# రెండిళ్ళు దగ్ధం - ఒకరి సజీవదహనం





**కొత్తగూడెం / అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎర్రగుంట శివారు తాలుక్ దార్ బంజర లో బుధవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల రెండిళ్ళు దగ్ధం కాగా ఒకరు సజీవదహనం అయిన విషాద సంఘటన ఇది. తొలుత ఎస్కే గౌస్ పాషా ఇంటి లో స్విచ్ బోర్డులో షాట్సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయి. ఆ సమయంలో అందరూ గాడనిద్రలో ఉన్నారు. వేడికి నిద్ర లేచిచూసే ఇల్లంతా మంటలు వ్యాపించాయి. గౌస్ కుటుంబ సభ్యులు కేకలు వేస్తూ బయటకు వచ్చారు. మంటలు ఇంటి పక్కన తాపీమేస్త్రీ యాకుబ్ ఇంటికి కూడా వ్యాపించాయి. రెండు ఇళ్ళు కాలిబూడిదయ్యాయి. గౌస్ పాషా ఇంటిలో నే ఉండిపోయాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడ్తున్న గౌస్ పాషా (35) మంటల్లో చిక్కుకుని సజీవదహనం అయ్యాడు. మంటలు వ్యాపించినప్పుడు అతను గాఢనిద్రలో ఉన్నారు. అందరు బయటకు రాగ, గౌస్ బయటకురాలేక పోయాడు. ఆయనను ఆ మంటలనుండి ఎవరు బయటకు తీసుకొచ్చే అవకాశం లేకుండా పోయింది. కాలిపోతు ఆయన వేసిన కేకలు అందర్నీ కదిలించాయి. మృతుడికి భార్య హసీన, ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. ఇంట్లోని రూ.30 వేలు



నగదుతో పాటు ఇంట్లో సామాగ్రి అగ్నికి ఆహుతైంది. యాకుబ్ ఇంట్లో సమాగ్రి పూర్తిగా కాలిపోయింది. అర్ధరాత్రి వేళ ప్రమాదం చోటుచేసుకోవడంతో మంటలు ఆర్పే పరిస్థితి లేకపోయింది. కొత్తగూడెంకు చెందిన అగ్నిమాపక శకటం ఇతర ఇళ్ళకు నష్టం జరగకుండా మంటలను అదుపులో తీసుకొచ్చింది. ఈ ప్రమాదంలో రూ.5 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. కేసు నమోదు చేసి ఎస్ఐ చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే జారే పరామర్శ అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం పరామర్శించారు. రెండు కుటుంబాలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా కృషి చేస్తానన్నారు. తహసీల్దార్ జగదీశ్వరప్రసాద్,ఆర్ ఐ మధు సంఘటన స్థలాన్ని సందర్శించి నష్టం అంచనా వేశారు. తక్షణసహాయం కింద బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.అయిదు వేలు నగదు, 30 కేజీల బియ్యం అందించారు





# ఏదులాపురం మున్సిపాలిటీ- ఖమ్మం రూరల్ మండలాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

# భక్తులకు అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు: ఎస్పీ రోహిత్ రాజు




కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి: ఈ నెల 6,7 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి, పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు,కళ్యాణ మంటపం,సెక్టార్లు, లడ్డూ,తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక QR కోడ్ ను, ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. https:// bhadrachalam.netlify.app ఆన్లైన్ లింకు ద్వారా నవమి పట్టాభిషేక మహోత్సవ తేదీలలో భద్రాచలంలో భక్తులు సులభంగా వారు చేరుకోవాల్సిన స్థలాలకు చేరుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా సుమారుగా 2000 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సహకరించగలరని కోరారు. అదే విధంగా ఆ రెండు రోజులు పాటు భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు వారు విధించే ఆంక్షలకు భద్రాచలం పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# పాల్వంచ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా జైనుల్లా బుద్దీన్



భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి జిల్లా బ్యూరో: పాల్వంచ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్, నవభూమి పాల్వంచ ప్రతినిధి ఎండి. జైనుల్లా బుద్దీన్ నియమితులైయ్యారు. స్థానిక ప్రెస్ క్లబ్లో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అయనను క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఎన్నిక చేసినట్లు అధ్యక్ష, కార్యదర్శులు ప్రకటించారు. 1989 సంవత్సరంలో ఆంధ్రపత్రిక విలేఖరిగా పాల్వంచకు పరిచయమయ్యారు. ఆనాటి నుండి నేటి వరకు పలు పత్రికలలో అయన ప్రస్థావన కొనసాగుతూనే ఉంది. గతంలో ఖమ్మం కేంద్రంగా వెలువడిన పోతుగడ్డ పక్ష పత్రికలో బ్యూరో చీఫ్ గా పనిచేసారు. అనంతరం ఉదయం, వార్త, ఆంధ్రభూమి దినపత్రికలలో రిపోర్టర్ గా పనిచేసి, పత్రికా రంగంలో విశేషామైన అనుభవం గడించారు. ప్రస్తుతం నవభూమి దినపత్రికలో సీనియర్ జర్నలిస్టు గా పనిచేస్తున్నారు. 36 సంవత్సరాల తన జర్నలిజం చరిత్రలో ఒక వార్త దినపత్రికలోనే సుమారు 20 సంవత్సరాల పాటు పాల్వంచ విలేఖరిగా సేవలందించారు. గతంలో రెండు పర్యాయాలు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పని చేశారు. తన ప్రెసిడెంట్ షిప్ లోనే ఇండ్ల స్థలాలు సాధించుకోగలిగామన్నారు. అంతే కాకుండా గతంలో గౌరవ అధ్యక్షులుగా గడించిన అనుభవం ఉందన్నారు. అలనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుతో ప్రెస్ మీట్ లో పాల్గొనే అదృష్టం తనకు దక్కిందన్నారు. తన సిన్సియారిటిని, సీనియారిటిని, గుర్తించిన ప్రెస్ క్లబ్ కార్యవర్గం, తనకు మరో మారు గౌరవ అధ్యక్షులుగా సేవ చేసుకునే భాగ్యం కల్పించటం పట్ల అయన కృతజ్ఞతలు తెలిపారు. జైనుల్లా బుద్దీన్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా నియమించటం పట్ల పలువురు పట్టణ ప్రముఖులు అభినందనలు, శు భాకాంక్షలు అందచేశారు.

# బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ఫిర్యాదు

శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 3: బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం, ఎన్.ఎస్.యు.ఐ. విభాగం నాయకులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో, ఫేక్ ఫోటోలు, వీడియోలతో వైరల్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన ఐటీడీఏ పిఓ బి. రాహుల్

భద్రాచలం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి: ఉత్సాహవంతులైన నిరుద్యోగులైన యువతీ, యువకులకు డీఎస్సీ ,ఎస్సై, ఇతర గ్రూపులకు సంబంధించిన పుస్తకాలు మరియు పాఠకులు విషయాలంగా కూర్చొని చదువుకోవడానికి అధునాతన హంగులతో రీడింగ్ రూము నిర్మాణం చేపడుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు భద్రాచలం పట్టణం తాత గుడి సెంటర్లోని గ్రంథాలయమును ఆయన సందర్శించి గ్రంథాలయంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న పాఠకులు చదువుకునే హాలు యొక్క నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో చదువుకోవడానికి సరైన పుస్తకాలు అందుబాటులో లేవని, దాతల సహాయంతో ఈ గ్రంథాలయం నడుస్తున్నదని, డీఎస్సీ, ఎస్సై, ఇతర గ్రూపులు ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పుడు సరిపడా పుస్తకాలు లేక చాలామంది యువతీ యువకులు ఇబ్బందులు పడుతున్నారని గతంలో యువకులు నా దృష్టికి తీసుకురాగా, గ్రంథాలయానికి విశాలంగా కూర్చొని చదువుకోవడానికి వంద మంది కూర్చొని చదువుకునే విధంగా ఖాళీగా ఉన్న ప్రదేశంలో హాలు నిర్మాణం పనులు జరుగుతున్నాయని, అలాగే మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు కూడా నిర్మిస్తామని, చదువుకునే మీటింగ్



హాలులో విద్యుత్ సౌకర్యంతో టేబుల్స్ కుర్చీలు అన్ని సమకూరుస్తున్నామని అన్నారు. ఒక వారం రోజులలో రీడింగ్ రూమ్ నిర్మాణం పూర్తి కావాలని ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డి హరీష్, టిపి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని హంగులతో ట్రైబల్ మ్యూజియం

- శ్రీ రామనవమికి ప్రారంభం
- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్



భద్రాచలం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి: భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్ ఆలోచన ప్రతి విషయంలో డిఫరెంట్ గా ఉంటుంది. ప్రతి పనిలో నూతన తరహా కోరుకుంటారు. ఏదైనా చక్కని ఆలోచన వచ్చిందంటే దాన్ని అమలు చేసే వరకు నిద్రపోరు. ఐటీడీఏ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లో ఇప్పటికే నూతన సంస్కరణలు తీసుకొచ్చి సఫలీకృతులైన ఐఏఎస్ రాహుల్ మరో నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. అదే భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం. గతంలో కొన్ని కొన్ని సౌకర్యాలతో పరిమితమైన ఈ మ్యూజియం ప్రస్తుతం అన్ని హంగులతో సిద్ధమైంది. చూపర్లను ఆకట్టుకునే విధంగా మారింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం కళ్ళకు కట్టినట్లు ఉట్టిపడేలా ఈ ట్రైబల్ మ్యూజియం కేరాఫ్ గా మారింది

**సజీవ సంస్కృతి కేరాఫ్ ట్రైబల్ మ్యూజియం**

భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం సజీవ సంస్కృతికి నిలయంగా మారింది. గిరిజనుల ఆనాటి ఆచార సాంప్రదాయాలు, జీవన విధానం, పండుగలు, ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి ట్రైబల్ మ్యూజియంలో భద్రపరిచారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు ఈ మ్యూజియంలో ఉన్న వస్తువులు చూపిస్తున్నాయి. ఇవి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గిరిజనుల ఇల్లు, వాకిళ్ళు, ఎడ్లబండ్లు, వేటకు ఉపయోగించిన వస్తువులు... ఇలా రకరకాలు ఆనాడు గిరిజనులు ఉపయోగించిన వస్తుశాలను ప్రదర్శనగా ఉంచటంతో ఇవి వీక్షకులను ఆలోచింప చేస్తున్నవి. గిరిజనుల వేషధారణ, అలవాట్లు, కట్టుబాట్లు తరతరాల చిత్రకళ కూడా శోభయామానంగా ఉన్నాయి. ఈ ట్రైబల్ మ్యూజియమును ఐటిడిఏ పిఓ రాహుల్ ఆధునికరించి ప్రస్తుతం అన్ని హంగులతో తీర్చిదిద్దారు. లైఫ్ స్టైల్ రూమ్, ఆర్నమెంట్ రూమ్, ఫెస్టివల్





రూమ్, హంటింగ్ రూమ్, ఇలా ప్రత్యేక రూముల్లో గిరిజనులు వాడిన పరికరాలను ఏర్పాటు చేశారు. ట్రైబల్ మ్యూజియం కు వచ్చే యాత్రికుల కోసం మరిన్ని అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. గిరిజనులు ఉపయోగిస్తున్నటువంటి మట్టి ఇల్లు, ట్రెడిషనల్ హౌస్ లు ఏర్పాటు చేసి వాటిని అందంగా తీర్చిదిద్దారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేకమైన బోటింగు ఏర్పాటు చేశారు. బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, ఆచరి ఇలా రకరకాల ఆటలు ఆడుకునేందుకు మైదానాన్ని ఏర్పాటు చేశారు. గిరిజనుల రుచికరమైన, బలవర్ధకమైన ఆహారాన్ని ఈ ట్రైబల్ మ్యూజియంలో సిద్ధంగా యాత్రికుల కోసం ఉంచుతున్నారు. ఈ తరహా ఫాస్ట్ ఫుడ్ యాత్రకులకు ఎంతగానో సౌకర్యంగా ఉండనుంది. ప్రత్యేక విదలంకరణతో, అడుగడుగు ఆచార వ్యవహారాలు ఉట్టిపడేలా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఆధునిక హంగులతో ట్రైబల్ మ్యూజియాన్ని సిద్ధపరిచారు. భద్రాచలం ప్రాంతానికి వచ్చే యాత్రికులతో పాటు, భక్తులు కూడా ఈ ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించేలా ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి రోజున ఈ ట్రైబల్ మ్యూజియం ప్రారంభించనున్నారు

# పారా లీగల్ వాలంటీర్లతో సమీక్షా సమావేశం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి: పారాలీగల్ వాలంటీర్లతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చి నెలకు సంబంధించి పారా లీగల్ వాలంటీర్స్ నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పిల్లల ఆశ్రమాలు,వృద్ధాశ్రమాలను, మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం



కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. పారా లీగల్ వాలంటీర్స్ ప్రజలకు వారధిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు

## జిల్లా పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాలు తిరిగి పొందడానికి ఆరు నెలల గడువు



**కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులతో సంభంధం ఉన్న 116 ద్విచక్ర వాహనాలు,10 ఇతర వాహనాలు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రపురం లో ఉన్నాయి జిల్లా పోలీస్ మోటార్ వాహనాల అధికారి ఓ.సుధాకరరావు తెలిపారు. వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను చూపించి తమ వాహనాలను ఏప్రిల్ 3 నుండి 6 నెలల లోపు పొందవచ్చని గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ముందుగా ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమర్పించి అక్కడి నుండి రుజువు పత్రాన్ని పొంది మోటారు వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొందవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల ప్రకారం ఈ అన్క్లైమేడ్ వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచడమైనదని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ట్రైకార్ రుణాల రద్దు మోసపూరితం- గిరిజన సంఘం



**కారేపల్లి,నవభూమి, ఏప్రిల్ 03:** గిరిజన యువతి యువకులకు మంజూరైన ట్రైకార్ రుణాలను రద్దు చేయటాన్ని నిరసిస్తూ గురువారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన యువకులు ధర్నా నిర్వహించారు. ట్రైకార్ రుణాలు మంజురైన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శిలు అజ్మీర శోభన్, బానోత్ బన్సీలాల్‌లు మాట్లాడుతూ 2022 - 23 ఆర్థిక సంవత్సరం గిరిజనులకు ట్రైకార్ ద్వారా మంజూరు చేసిన రుణాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం గిరిజనులను మోసం చేయటమైనన్నారు. గిరిజనులకు ట్రైకార్ ద్వారా ఒక్కొక్కరికి రూ.లక్ష రుణం మంజూరు జరిగిందన్నారు. మంజురైన రోజు నుంచి లబ్ధిదారులు రుణం కోసం మండల, జిల్లా కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారన్నారు. మంజూరైన ట్రైకార్ రుణాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించటం దారుణమన్నారు. ట్రైకార్ లో రుణాలు మంజూరైన లబ్ధిదారులకు వెంటనే రుణాలు ఇవ్వాలని, గిరిజన సమస్యలపై ఈనెల 7న గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ చేపట్టతున్నట్లు తెలిపారు. దీనిని గిరిజనులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జరిగిన గిరిజన సంఘం నాయకులు జాటోత్ కిషన్, మాలోత్ శ్రీను, అజ్మీర శ్రీను, భూక్య పవన్, భూక్య లక్ష్మణ్, మాలతి, మంచా తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కిగౌడ్

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 03 ఏప్రిల్-** దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కార్పొరేటర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు పొరపాటుగా ఒప్పుకోవాలి అని డిమాండ్ చేసిన మధుయాష్కి గౌడ్ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ , మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఈరోజు పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్యాల కారణం నృత్యం ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం మధుయాష్కీ గౌడ్ సంప్రదించారు. స్పందించిన ఆయన మంత్రి శ్రీధర్ బాబు ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించారు. ఈ మేరకు మన్సూరాబాద్ కు చెందిన తంగేళ్ల పవన్ (రూ.35,000/-), బి.యన్.రెడ్డి నగర్ కు చెందిన చింతకాయల ఆంజనేయులు (రూ. 60వేలు), లింగోజిగూడ మారుతి నగర్ కు చెందిన తిప్పర్తి అనసూయ (రూ.59 వేలు) , లింగోజిగూడ ధర్మపురి కాలనీ చెందిన గోరంట రాజేంద్రప్రసాద్ (రూ.85 వేలు),.

# చేలల్లో కుంటలు నిర్మాణం రైతుల ఆర్థికాభివృద్ధికి ఊతం

- రాజీవ్ వికాసం హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేపట్టాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** వ్యవసాయ భూములలో కుంటల నిర్మాణం రైతుల ఆర్థికాభివృద్ధికి నాంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఉపాధి హామీ పనులు, జల్ సంచయ్ జన్ భాగీదారి, నర్సరీలలో మొక్కల పెంపకం, త్రాగునీటి పైపుల మరమ్మత్తు పనులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, అంగన్వాడీలలో విద్యుదీకరణ తదితర అంశాలపై గురువారం ఐ డి ఓ సి నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ లక్ష్యాలను సాధించినందుకు అధికారులను అభినందించారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఉపాధి హామీ పథకం లక్ష్యాలను త్వరితగతిన పూర్తయ్యాలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో అన్ని వ్యవసాయ భూముల్లో ఫాం పాండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 52 వేల బోర్లు వ్యవసాయ భూముల్లో ఉన్నాయని, కనీసం 50 వేల ఫామ్ పౌండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. బోర్ ఉన్న ప్రతి వ్యవసాయ భూమిలో కచ్చితంగా ఫాం పౌండ్ ఉండాలన్నారు. ఫాం పాండ్ ద్వారా చేపల పెంపకం, అజోల్ల పెంపకం సాగు చేయడం ద్వారా రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. మన జిల్లాలో చేపడుతున్న ఫాం పౌండ్ త్రవ్వకాలు, మునగ సాగు వంటి వాటిని ఆదర్శంగా ఇతర జిల్లాలు తీసుకుని ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం కూలీల అందరికీ జీవనజ్యోతి మరియు జీవన సురక్ష పథకం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరికి ఆ పథకాల యొక్క ప్రయోజనాలు వివరించాలని అధికారులను ఆదేశించారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందువలన ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులు వద్ద త్రాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. జల్ సంచయ్ , జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలు మరియు ప్రభుత్వ స్థలాలో ఎన్ని ఇంకుడు గుంతలు త్రవ్వడానికి అవకాశం ఉందో సోమవారం లోగా నివేదికలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో కలిసి ఉద్దేశించిన పరిమాణంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు సమన్వయంతో చేపట్టాలన్నారు. జిల్లాలో త్రవ్విన ఇంకుడు గుంతల చుట్టూ గోరింటాకు మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పౌండ్ వివరాలను గ్రామ మండల మరియు జిల్లా స్థాయిలో నివేదికల సమర్పించాలని ఆదేశించారు. ఇంకుడు గుంతలు నిర్మాణాల్లో జిల్లాలోని యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఇంకుడు గుంతలు నిర్మాణం చేపడతారు వారిని ఆగస్టు 15 న 5 గురికి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుంది అని తెలిపారు. నిర్మాణం చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి అవార్డు రావాలని అందులో మన జిల్లా అగ్రస్థానంలో నిలవడమే ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. మే 31 వ తేదీ నాటికి అన్ని వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని ఆయన తెలిపారు. స్వచ్ఛభారత్ లో భాగంగా మంజూరైనటువంటి మరుగుదొడ్ల నిర్మాణం వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని నర్సరీలో ఖాళీగా ఉన్న బ్యాగులలో మందారం, మునగ మొక్కలను పెంపకం చేపట్టాలన్నారు. మునగ సాగులో మన జిల్లా తమిళనాడును మించాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పైప్ లైన్ల మరమ్మత్తుల వివరాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని, పనులు పూర్తి చేయడంలో నాణ్యత పాటించాలని, ఇంకా ఎక్కడైనా త్రాగునీటికి అవసరమైన పైప్ లైన్ ల వివరాలను అందించాలన్నారు. సోమవారంలోగా అందించాలన్నారు.ఏప్రిల్ నెల ఆఖరి లోపు అన్ని పనులను పూర్తి చేయాలని, మారుమూల ప్రాంతాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జనవరి 26న మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులను త్వరిత చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మిగిలిన గ్రామాలలో కూడా లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి జాబితా తయారు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ఉపయోగించుకొని సంపద పెరిగే విధంగా పరిశ్రమలు స్థాపించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి మండల పరిషత్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని, దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని, పథకం కోసం దరఖాస్తు కు వచ్చిన వారి వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించి దరఖాస్తులను పూర్తి చేయడానికి ఒక అధికారిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 14 వరకు గడువు ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, అన్ని అంగన్వాడి కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా పనులను చేపట్టాలన్నారు. చేపట్టిన పనుల వివరాలను ఫోటోలు మరియు నివేదికలు సమర్పించాలని రెండు వారాల్లో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న బియ్యం పంపిణీ పథకం అమలులో భాగంగా ప్రతి మండలంలో ఒకచోట స్థానిక శాసనసభ్యులచే సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెన్షన్ దారుడు ఎవరైనా చనిపోతే వారి వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ వెంటనే పెన్షన్ దారుని భార్య కు పెన్షన్ మంజూరు అయ్యే విధంగా వితంతు పెన్షన్ లేదా 57 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్ మంజూరయ్యే విధంగా ఆన్లైన్లో అప్డేట్ చేయడం ద్వారా వెంటనే భార్యకు పెన్షన్ మంజూరు అవుతుందని కాబట్టి ఎంపీడీవోలు అప్డేషన్ కచ్చితంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడీ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,మిషన్ భగీరథ ఈఈ లు నలిని, తిరుమలేష్ ,ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలలో ప్రధాని చిత్రపటం ఏర్పాటు చేయాలి

**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 3:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు రేషన్ దుకాణాల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలని జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు మోడీ చిత్రపటాన్నిఎర్రుపాలెం రేషన్ షాప్ డీలర్ కు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా కోటేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చేటువంటి గరీబ్ కళ్యాణ్ పథకాలలో కేంద్రం వాటా ఎక్కువగా ఉన్నందువలన ప్రధాని చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలన్నారు.ఎర్రు పాలెంలోని బూత్ నెంబర్ 232 రేషన్ షాప్ డీలర్ ధారా శ్రీనివాసరావుకు మోడీ చిత్రపటాన్ని అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కందు కూరు కృష్ణయ్య,చల్లా సురేష్,మోహన రావు,ఎస్టి మోర్చా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,దేవరకొండ నవీన్,మేష పోగు వేణు,అద్దంకి లింగయ్య,దాసరి దయాకర్, కందుకూరు రూబేను తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



# విద్యార్థులకు టీ షర్ట్ పంపిణి



**కారేపల్లి, నవభూమి, ఏప్రిల్03 :** మండల పరిధిలోని మోకాళ్ళ గుంపు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎన్ఆర్ఐ దంపతులు గురువారం టీ షర్ట్ వితరణ చేశారు. ఎన్ఆర్ఐ బానోత్ వంశీకృష్ణ%-%దివ్య దంపతుల కుమార్తె మౌక్తికన్కెరా పుట్టిన రోజు పురస్కరించుకోని విద్యార్ధులకు టీషర్టులను హెచ్ఎం అజ్మీరవీరునాయక్, మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మాస్‌ల్కెన్ నాయకులు గుగులోత్ తేజ్యనాయక్ చేతుల మీదిగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్ధులకు యూనిఫాం, ఇతర సామాగ్రీలను దాతలు అందజేయటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో దారావత్ మునిరామ్, హెచ్ఎం కామల్ల సుందరయ్య, అజ్మీర దస్రు నాయక్, అంగోత్ రమేష్, వర్క మోహన్, చీమల అజయ్, వాసం నాగమణి, సుజాత తదితరులు పాల్గొన్నారు

# మూకమామిడి పంచాయితీలో సన్న బియ్యం పంపిణీ

## ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ తాటి తులసి



**ములకలపల్లి ఏప్రిల్ 3 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఏప్రిల్ నెల నుండి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. గురువారం నాడు అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచనల మేరకు ములకలపల్లి మండలంలో మూకమామిడి గ్రామ పంచాయతీలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మూకమామిడి మాజీ ఎంపీటీసీ తాటి తులసి. ఈ కార్యక్రమంలో పంచాయతి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంతుల సత్యనారాయణ ఉపాధ్యక్షులు తాటి భద్రం, కార్యదర్శి కోండ్రు ప్రసాద్, రేషన్ షాప్ డీలర్ కోర్స నాగేశ్వరరావు, పంచాయతి కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మిశెట్టి శ్రీను, భూక్యా అశోక్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 3 (నవభూమి ప్రతినిధి):** సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం అని, బియ్యం పంపిణీ పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంచాల మండల పరిధిలోని ఆగపల్లి గ్రామంలో మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు లక్కుమల్ల కల్పన, ఏ బ్లాక్ అధ్యక్షురాలు దూసరి లావణ్య ల ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం రేషన్ కార్డు దారులకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలకు నిజమైన ఆహారభద్రత లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న సన్న బియ్యం పంపిణీ నిర్ణయంతో ఎంతోమంది నిరుపేదలు మంచి ఆహారాన్ని పొందగలుగుతారని అన్నారు. సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల పక్షపాతిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, బాలశివుడు గౌడ్, చీమల జంగయ్య, రమాకాంత్ రెడ్డి, ఎరుపుల రాజు, బాలయ్య, గ్రామ అధ్యక్షుడు సావద్ రాజు, సాయిలు, అజయ్, అనిల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె









**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 3 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం గ్రామంలో రాచకుంట రవి కుమార్తె నిశ్చయతాంబూలాల వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. పెద్దిరెడ్డిగూడెంలో కాకా వీరస్వామి వెంకటరమణ దంపతులకు కుమారుడు నాగరాజు - పవిత్ర ల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అదే గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన కుంజా వీరమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళి అర్పించారు. అనంతరం మిడియం లక్ష్మి అనారోగ్యంతో మరణించిగా వారి భౌతికకాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రంలో శివాలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ చార్యులు నాన్న దశదిన కర్మలలో పాల్గొని సంతాపం తెలిపారు. గత రాత్రి యర్రగుంట తాలుక్ దార్ బంజర గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి రెండు ఇళ్లతో పాటుగా గౌస్ పాషా అగ్నికి ఆహుతై మరణించిగా ప్రమాద స్థలాన్ని సందర్శించి కుటుంబసభ్యులను ఓదార్చి ప్రభుత్వ పరంగా అన్నివిధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పాత పాల్వంచలో అనాజ్ రైస్ ఇండస్ట్రీ ప్రారంభోత్సవం

## ■ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల






**పాల్వంచ ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** పాత పాల్వంచకు చెందిన మహ్మద్ మోసిన్ ఆధ్వర్యంలో అనాజ్ రైస్ ఇండస్ట్రీ పేరుతో నిర్మించిన రైస్ మిల్లును గురువారం ప్రారంభించారు. సుమారు 15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ రైస్ మిల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అయన సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, రైస్ మిల్లు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల దంపతులు రైస్ మిల్లు యజమానిని శాలువా, బొకేలతో సత్కరించి అభినందించారు. అనంతరం అయన మాట్లాడుతూ పాత పాల్వంచలో భారీ వ్యయంతో రైస్ మిల్లు నిర్మించడం శుభపరిణామమని, దీని వలన ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమాల్లో రైస్ మిల్లు యజమాని మహ్మద్ మోసిన్ తోపాటు ఎండీ యుసుబ్, ఎండీ సర్వర్, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి మధు, కందుకూరి రాము, సయ్యద్ యాకుబ్, సయ్యద్ వజీర్, సయ్యద్ నజీర్, ఖాజామియా, పులి సత్యనారాయణ, సయ్యద్ జానిమియా, సయ్యద్ ఖాజామియా, తదితరులు పాల్గొన్నారు

# గుంపెల్లగూడెంలో ఇంటి మణిదీపం

**కారేపల్లి,నవభూమి,ఏప్రిల్03 :** మండల పరిధిలోని గుంపెల్లగూడెంలో మూతి రామకృష్ణాస్వప్న దంపతులకు ఆడ పిల్ల జన్మించటంతో మండల అధికారులు ఆ గ్రామంలో ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలిక తల్లిదండ్రులను శాలువతో సన్మానించి స్వీట్, ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈసందర్బంగా మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్‌బాబు, ఎంపీడీవో జీ.సురేందర్ లు మాట్లాడుతూ లింగ వివక్షత లేని సమాజం కోసం అడ పిల్లల సంరక్షణ కోసం జిల్లా కలెక్టర్ చేపట్టిన ఇంటి మణిదీపం కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ దేవేంద్ర, గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్యా వెంకటేష్, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

లిరాజీవ్ యువవికాసంపై అవగాహన నిరుద్యోగ యువతియువకులకు ఉపాధీ చూపే రాజీవ్ యువ వికాసంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్‌బాబు, ఎంపీడీవో సురేందర్ లు అన్నారు.



పథకంలో గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని జీపీ కార్యదర్శులను కోరారు. అన్ లైన్ చేసిన దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని లబ్ధిదారులను కోరారు

## వైభవంగా ఐదో రోజు శ్రీదేవి వసంత నవరాత్రులు









**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో గురువారం శ్రీ అమ్మవారి వసంత నవరాత్రోత్సవముల భాగంగా ఐదవ రోజు వైభవంగా నిర్వహించారు. ఉదయం 5:00 గంటలకు సుప్రభాత సేన ప్రాత: కాలార్చన, శ్రీ చక్రార్చన, సూర్య నమస్కారములు, మూలమంత్ర, అనుస్థానం హెూమం, జపములతో అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన, నిర్వహించారు. చండీ సప్తసతీ పారాయణం, మహన్యాస పూర్వక, ఏ కా దశ రుద్రాభిషేకము, శ్రీ సూక్త పారాయణ, హెూమము, ఈ సందర్భంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, మధ్యాహ్నం మహా నివేదన, అనంతరం 2:30 గంటల నుండి మల్లెపూలతో లక్ష సుమార్చిన, శ్రీ లలితా సహస్ర నామ హవ నము నిర్వహించారు. సాయంత్రం 7:30 గంటలకు నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు దేవస్థాన అర్చకులు, రుత్వికులు, సిబ్బంది పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు

## శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 03, (నవభూమి ప్రతినిధి) :** హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ వారి మంగళ శాసనాలతో స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహెూత్సవం జరుగుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం అన్నారు. సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ని గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5న ఉప్పల్ భాగయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఉగాది వేడుకల సంబరాలు పురస్కరించుకొని బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర రంగాలలో విజయం సాధించిన ప్రముఖ వ్యక్తులను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సోదరీ సోదరమణులందరు పెద్ద ఎత్తున హాజరై ఉగాది పురస్కారాలు జయప్రదం చేయాలన్నారు

# టిప్పర్ లారీ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

■ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన సన్మానం





**టేకులపల్లి ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** కోయగూడెం ఓపెన్ కాస్ట్ టిప్పర్, లారీ అసోసియేషన్ కార్యాలయాన్ని గురువారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభోత్సవం చేశారు. అంతకముందు టేకులపల్లి లో ఎమ్మెల్యే సహా అనుచరులు భారీ ప్రదర్శన నిర్వహించారు. టేకులపల్లి, కోయగూడెం రహదారిలో చుక్కల బోడు స్టేజి వద్ద అసోసియేషన్ కార్యాలయాన్ని నిర్మించారు. అదేవిధంగా బొగ్గు లారీలు టిప్పర్లు నిలుపుదల చేయడానికి యార్డు స్థలాన్ని ఏర్పాటు చేశారు. వీటిని ఎమ్మెల్యే కోరం ప్రారంభించారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్ ఏరియాలో రుద్ర మెకానిక్ షెడ్ ని ఎమ్మెల్యే కనకయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ కార్యాలయంలో లారీ యజమానులు ఎమ్మెల్యే కనకయ్యను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నేలవల్లి నరసింహారావు, చిట్టిబాబు, బాడీ లారి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మౌలానా, టిప్పర్ అసోసియేషన్ సభ్యులు వెంకట్, సురేష్, నరేష్, మోహన్, వీరన్న, రమేష్, అక్కు, ఇల్లందు డిఎస్పి చంద్రభాను, టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్, కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ రెడ్యానాయక్, ఈది గణేష్, కోరం సురేందర్, పోశాలు, రావూరి సతీష్ పాల్గొన్నారు.

# వ్యక్తి స్వేచ్ఛను, హక్కులను కాలరాస్తున్న బిజెపి నేతలు

■ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో క్రైస్తవులు, ముస్లింలు, ఇతర మైనార్టీలపై పెరుగుతున్న దాడులు

■ పాస్టర్ పగడాల ప్రవీణ్ హత్యపై న్యాయవిచారణ జరిపించాలి

■ మాల మహానాడు ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు కాలే పుల్లయ్య





**ఇల్లెందు టౌన్ ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** భారతదేశంలో క్రైస్తవ మతస్తులు, ఇతర మతాలపై, మత గురువులపై, దాడులు చేస్తూ, వారిని హతమార్చిన పరిస్థితి జరుగుతున్నది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి ప్రాంతంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ ని రోడ్డు ప్రమాదం పేరుతో హతమార్చిన ఘటన జరిగినదని మాల మహానాడు ఇల్లెందు పట్టణ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో మాల మహానాడు ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు కాలే పుల్లయ్య అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాస్టర్ పగడల ప్రవీణ్ ని అతి కిరాతకంగా హత్య చేసి, కప్పిపుచ్చుకునేందుకు, మతతత్వ బిజెపి పార్టీ నేతలు తప్పుడు వీడియోలను తయారు చేస్తూ, వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేస్తూ, వారి హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నాన్ని చేయడం దుర్మార్గమైన చర్యని కాలే పుల్లయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో క్రైస్తవ మతస్తులను, ముస్లిం మతస్తులను, ఇతర మైనార్టీలపై దాడులు చేస్తూ, తీవ్రంగా హింసిస్తూ, వారిని వివిధ రూపాలుగా హత్యలు చేస్తున్న, పరిస్థితి జరుగుతుందని మాల మహానాడు ఇల్లందు పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వేమూరి సాల్మన్ రాజ్, అబ్బూరి సునీల్ కుమార్ విమర్శించారు. భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని మత స్వాతంత్ర హక్కుని, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుని హరిస్తున్న బిజెపి పార్టీ నేతలు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ మత స్వేచ్ఛ హక్కును కాలరాస్తున్నారని ముస్లిం, మైనార్టీ మతాల మనుషుల్ని చంపుకు తింటున్న బిజెపి నేతలు, ఇల్లందు ప్రాంతంలో కొంతమంది బీజేపీ నేతలు ఇల్లందు ప్రాంత క్రైస్తవ మతస్థులపై ఇతర మైనార్టీలపై వాట్సాప్ గ్రూపులలో తప్పుడు పోస్టులు పెడుతూ, వారిని వేధింపుల గురి చేయడం, దుర్మార్గమైన చర్యని ఇల్లందు ప్రాంత బిజెపి, ఆర్ ఎస్ ఎస్ నేతలకు కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, కుల సంఘం నేతల ఆధ్వర్యంలో కలిసి పోరాడేందుకు ముందుకొస్తామని, మా హక్కులకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ఇల్లందు ప్రాంత బిజెపి నేతలకు తెలియజేస్తున్నాం. క్రైస్తవ పాస్టర్ పగడాల ప్రవీణ్ హత్యపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు సమగ్ర దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సంద ప్రవీణ్, మలిపెద్ది కమలాకర్, మంద శ్యామ్, వీరభత్తుల నవీన్, రాజేష్, జ్ఞాన సుందర్, గుర్రం బిక్షపతి, వేమురీ రాజు, కమటం చంద్రకళ, కమలాకర్, పాల్గొన్నారు

# బిజేవైఎం ఆధ్వర్యంలో నిరసన

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 3:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాఠీ ఛార్జ్ చేయడాని మొన్న జరిగినచలో హెసియు కార్యక్రమంలో లిబిజవైఎం నాయకుల పట్ల పోలీస్ లు ప్రవర్తన విధానాని భారతీయ జనతా యువమోర్చా వ్యతిరేకించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి వై ఎంఆధ్వర్యంలో లికాంగ్రేస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నిరసన , దిష్టి బొమ్మ దహనం,కార్యక్రమాలు జిల్లాలోని అన్ని సెంటర్లలో నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందివిశ్వవిద్యాలయం భూములను కాపాడుకోవాలి అదేవిధంగా పర్యావరణాన్ని మూగజీవాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న అమాయక విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం పట్ల బాధ్యతలి వహిస్తూ రేవంత్ రెడ్డి తక్షణమే బహిర్గత క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేస్తూ.. కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో సూరారం చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది..

# లాభదాయక మామిడి పంటను రైతులు సాగు చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### కామేపల్లి మండలం గోవింద్రాలలో మామిడి తోటలో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామేపల్లి, నవభూమి,ఏప్రిల్ 3 :** పండ్లలలో లాభదాయక మామిడి పంటను అధికంగా రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కామేపల్లి మం డలం గోవింద్రాల గ్రామంలో రాష్ట్ర ఆదర్శ మామిడి రైతు,ఉత్తమ అవార్డు గ్రహీత బానోత్ లక్ష్మణ్ పండిస్తున్న కార్బోరహిత మామిడి పంటలను పరిశీలించారు. మామిడితోటలో లక్ష్మణ్, రైతులతో కలిసి కలెక్టర్ ముచ్చటించారు.గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంత ర్ పంటల సాగు ఏమైనా ఉం దా, మామిడి పంట సంవత్స రానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మామిడి సాగు విధానం పంట అధిక దిగుబడికి తీసుకుంటున్న చర్యలు మార్కెటింగ్ విధానాన్ని రైతును అడిగి తెలుసుకున్నారు.మామిడి సాగుకు రైతులు ఆసక్తి చూపిందుకు చేపట్టాల్సిన చర్యలు వారికి ప్రభుత్వపరం గా అందించాల్సిన తోడ్పాటు వివరాలు అధికారులతో పాటు రైతును అడిగి తెలుసుకున్నా రు. కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయం ద్వారా అధిక ఆదాయం పొందుతున్న వివ రాలతో పాటు కష్ట నష్టాలను రైతు లక్ష్మణ్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువ రైతులు లాభదాయక పంటలపై ఆసక్తి చూపాల న్నారు.గ్రామంలో ఉన్న రెవె న్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకా లను రైతులు స్వదినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట డిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఎం వి మధుసూదన్, ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు, తహ సీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎం పీడీఓ జి.రవీందర్, ఏఓ బి. తారాదేవి, ఏఈవో లు జి.ఉష, బి.జగదీశ్వర్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ బి.సతీశ్, ఉద్యాన అధికారి వేణు, శ్రావణి, ఆర్ఏ సక్రు, ఎంపీఓ పి. ప్రభాకర్ రెడ్డి, సూపర్వైజర్ వి.లలితమ్మ, బానోత్ లాలా, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత అధికారు లు, పంచాయతీ కార్యదర్శి, వాంకుడోత్ శ్రీకాంత్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ నుంచి ఎస్సై (టు) డిఎస్పీగా ఎన్నికైన సుజాతకు ఘనంగా సన్మానం

### గ్రూప్ వన్ విజేతను సన్మానించిన సిఐటియు నేతలు

**వీపనగండ్ల ఏప్రిల్ 4 నవభూమి–** పానగల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామంలో గ్రూప్ వన్ ర్యాంకర్ ప్రస్తుత మూసాపేట ఎస్సై కే సుజాత నివాసంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము. అనుబంధ సంఘాల నాయకులు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రామేశ్వరమ్మ. అంగన్వాడి యూనియన్ నాయకురాలు తిరుపతమ్మ. హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుసిరెడ్డి పరమేష్. కోమరి దేవేందర్. కోమారి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మెంబర్ కార్తీక్ గౌడు,తో కలిసి గ్రూప్ వన్ ర్యాంకర్ ప్రస్తుత మూసాపేట ఎస్సైని పూలమాల, శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ,,, నేటి విద్యార్థులకు సుజాత ఆదర్శప్రాయమని. కష్టాలను అధిగమిస్తూ కానిస్టేబుల్ ఉద్యోగం నిర్వర్తిస్తూ, ఎస్సైగా ఉద్యోగం సాధించి మూసాపేట ఎస్సైగా కొనసాగుతూ గ్రూప్ వన్ కు ప్రిపేర్ అవుతూ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలు విడుదల కాగా ఇందులో ఎస్ఐ సుజాత 459 మార్కులతో 405 ర్యాంకు సాధించారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధనే ప్రెస్ క్లబ్ ధ్యేయం

- పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బురామ్, లెనిన్
- ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఎండి జైనుల్లాబుద్దీన్
- గౌరవ సలహాదారులుగా రాళ్లబండి కృష్ణమూర్తి నియామకం









**పాల్వంచ ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** గత అనేక సంవత్సరాలుగా పాల్వంచ లో జర్నలిస్టు వృత్తిలో ఉంటూ, నివసించేందుకు సరి అయిన నీడలేని అర్హులైన జర్నలిస్టు సోదరులకు ఇళ్ల స్థలాల సాధనే ధ్యేయంగా ప్రెస్ క్లబ్ కమిటీ పని చేస్తుందని స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బురామ్, లెనిన్ అన్నారు. గురువారం భద్రాచలం ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న స్థానిక ప్రెస్ క్లబ్ లో మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గత నెల 17న ప్రెస్ క్లబ్ నూతన కమిటీ కోసం నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులుగా అనుమలగుర్తి అబ్బురామ్ (ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా సంగీతం లెనిన్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా గాడేపల్లి వీరభద్రం (ప్రజాజ్యోతి), ఉపాధ్యక్షులుగా జగదీష్, సహాయ కార్యదర్శి దారా శ్రీనివాస్ ఎన్నికైన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే రెండు నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రెస్ క్లబ్ గురువారం అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి పట్టణ సీనియర్ పాత్రికేయులైన ఎం.డి. జైనుల్లా బుద్దీన్ ను గౌరవ అధ్యక్షులుగా, రాళ్లబండి కృష్ణమూర్తిలను గౌరవ సలహాదారుగా, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బురామ్, లెనిన్ లు ఇతర పాత్రికేయుల కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు పొందేలా పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం తమ కమిటీ తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. సభ్యులందరి సహకారంతో ప్రెస్ క్లబ్ హుందాతనాన్ని పెంచే విధంగా మంచి కార్యక్రమాలను చేపడుతూ, అందరి సహకారంతో ముందుకు సాగుతామన్నారు. ఇండ్ల స్థలాలతో పాటు ప్రతి జర్నలిస్టు కు హెల్త్ కార్డు అందేలా చూస్తామన్నారు. అదే విదంగా అక్రిడేషన్ కార్డు కూడ వచ్చేలా ప్రయత్నిస్తామన్నారు. కలిసి కట్టుగా ఉంటూ, తమ సమస్యల సాధన కోసం ప్రెస్ క్లబ్ తో పాత్రికేయులంతా కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జగదీష్, సహాయ కార్యదర్శి దారా శ్రీనివాస్, కోశాధికారి వీరభద్రం, సీనియర్ పాత్రికేయులు చంద్ర నరసింహారావు, ఇ రఘు, బాలినేని సత్యనారాయణ, పవన్, రవీందర్, పి పుల్లారావు, సోమేశ్, బి నాగేశ్వరరావు, నందిరాజు, బి రమేష్, ఎస్ డి నజీర్, కె మహేష్, ఏ వెంగళరావు, సందీప్, అల్లాడ రమేష్, ఎం ఏ రజాక్, పి వెంకటనారాయణ, అక్బర్, మస్నా శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు జైనుల్లా బుద్దీన్, గౌరవ సలహాదారులు కృష్ణమూర్తిలను పలువురు పాత్రికేయులు అభినందించారు

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సింగరేణి మనుగడకు ప్రమాదం

- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్






**మణుగూరు ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణాలో బొగ్గు బ్లాకులు సింగరేణికి ఇవ్వడానికి నిరకరణ వల్లనే సింగరేణి భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారిదని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి కె యల్ మహేంద్ర భవన్ ఏఐటీయూసీ ఆఫీసులో ఈపి ఆపరేటర్స్ జనరల్ బాడి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ రామనర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై రాజ్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల హక్కులతో పాటు సంస్థ మనుగడ కోసం పోరాటం చేయడానికీ ఏఐటీయూసీ సిద్ధంగా ఉందని అన్నారు. బొగ్గు బ్లాకుల కోసం టెండర్లలో వేయక తప్పదని అన్నారు. ఈపి అపరేటర్స్ గ్రేడ్స్ మరియు ఇతర సమస్యల పరిష్కారనికి ఏఐటీయూసీ యాజమాన్యంతో చర్చించి పరిష్కరం చేయడం జరుగుతుందని బొగ్గు ఉత్పత్తిలో కీలక భూమిక పోషిస్తున్నరాని సమస్యలు వెంటనే పరిష్కారం చెయ్యాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. మే 20న జరిగే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చెయ్యాలని కార్మికులను పిలుపునిచ్చారు. కార్మిక కుటుంబలకు మెరుగైన వైద్యంతో కార్మికుల కల సొంత ఇంటి పథకం రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ వెంటనే కమిటీ వేసి అమలు చెయ్యాలని డిమాండు చేశారు. బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్ మాట్లాడుతూ కలిసి కట్టుగావుండి పోరాటం చేస్తే ఏదైనా సాధించవచ్చని కార్మికులను విచ్చిన్నం చేసేవారిపట్ల జాగ్రత్తగా ఉండాలని ఎఐటీయూసీ ఎప్పుడు కార్మికుల పక్షమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ పుల్లారావు, గంగాధర్, ఆదేర్ల సురేందర్, ఆవుల నాగరాజు, బి సురేందర్ రావు, ఆడెపు రాజశేఖర్, శనిగరపు కుమారస్వామి, పిట్ సెక్రెటరీస్ సాయి ప్రకాష్, రవి, శరత్, కృష్ణ, పాపరావు, ఉసెన్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ తొలి ఉద్యమ కెరటం దొడ్డి కొమరయ్య

**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**కామేపల్లి, నవభూమి,ఏప్రిల్ 3 :** భూమి కొరకు భుక్తి కొరకు తెలంగాణ విముక్తి కొరకు నిజాం నిరంకుశత్వాన్ని, రజాకార్లను భూస్వాములను ఎదిరించి ఆనాటి తుపాకీ తూటాలకు నేలకొరిగి ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఉద్యమ కెరటంగా,తొలి తెలంగాణ సూర్యుడిగా నిలిచిపోయిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో దొడ్డి కొమరయ్య 98వ, జయంతి సందర్భంగా గురువారం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య 1927 ఏప్రిల్ 3న నేటి జనగామ జిల్లా కడవెండి గ్రామంలో గట్టమ్మ కొండయ్య దంపతులకు జన్మించి ఆనాడు జరిగిన భూస్వామ్య జమీందారుల అరాచకాలకు కమ్యూనిస్టు పార్టీ అండన తిరుగుబాటు చేసి జాగిర్ధర్ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి గూ%శీ%డాల చేతిలో జరిగిన పోరాటంలో ఉద్యమాలకు ముందు ఉండి తన గుండెను ఎదురొడ్డీ కేవలం 19 సంవత్సరాల వయసులో తుపాకి తూటాలకు బలి అయిన తెలంగాణ ప్రత్యేక సాధన తొలి సాయుధ పోరాట అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను పాలకులు నెరవేర్చాల్సిన అవసరం ఉందని, అలాంటి వీరుడు సాధించిన ఆశయంతో మనమంతా తెలంగాణ సాధించుకున్నామని, అలాంటి మహా వ్యక్తిని ఈనాడు గుర్తించి ప్రభుత్వం అధికారికంగా జయంతి కార్యక్రమం చేయాల్సిన అవసరం ఉందని, కానీ ఈనాడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దొడ్డి కొమరయ్య ఆశయాల సాధనకు పాటుప డుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు నాయక్, బాదావత్ నాగరాజు, పాటి పండ్ల ప్రసాద్,చింతల పెద్ద వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు మండల కన్వీనర్‌గా బాల గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**కార్మికుల సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తాం,సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు**



వీపనగండ్ల ఏప్రిల్ 4 నవభూమి- వీపనగండ్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లో సీఐటీయూ మండల నూతన కమిటీని వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు ఆధ్వర్యంలో మండల కమిటీ లోకి 17 మంది ఎన్నికయ్యారు. మండల నూతన కమిటీ కన్వీనర్ గా బాల గౌడ్ కమిటీ సభ్యులుగా ఆశన్న, బాలకృష్ణ చారి ,రంగస్వామి, సుగుణ భాయ్, రామన్ గౌడ్, సువర్ణ, రాధ, రాణి, దర్గయ్య, ఆంజనేయులు, శ్రీను, విజయ్, ఈశ్వరయ్య, మధు, నీరజ, రాధ 17 మందితో నూతన కమిటీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలగౌడ్ మాట్లాడుతూ,,, రానున్న రోజుల్లో మండలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేయడం కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు మండల కన్వీనర్ బాలగౌడ్. కమిటీలో ఎన్నికైన సభ్యులు తమ కేటాయించిన బాధ్యతలను కార్మికుల కోసం నిరంతరం ఉద్యమిస్తామని ఎన్నిక అయిన సభ్యులు అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టియుసిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**■ జి రామయ్య పిలుపు**



**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 3:** అసంఘటిత సంఘటిత రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పోరాడుతున్నదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక చట్టాల సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం నిర్వహిస్తున్న టి.యు సి ఐ జిల్లా ప్రధమ మహాసభ ఏప్రిల్ 13న వైరా పట్టణంలో నిర్వహించబోతున్నాము దీనికి కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య కోరారు ఈరోజు ఖమ్మం ఏరియా కమిటీ సమావేశం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఏరియా కమిటీ అధ్యక్షులు ములకలపల్లి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జి రామయ్య ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం పనిచేస్తుంది ఈ జిల్లాలో భవనిర్మాణ కార్మికుల సమస్యల పైన హమాలీ మున్సిపల్ వర్కర్స్ సమస్యల పై విద్యుత్తు అంగన్వాడీ కేజీబీవీ వర్కర్స్ సమస్యల పైన నిరంతరం పోరాట నిర్వహిస్తున్నటువంటి సంఘం టియుసిఐ సంఘం జిల్లాలో రాష్ట్రంలో కార్మికులకు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహిస్తున్నది భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం పోరాట నిర్వహించుకోవడానికి జిల్లాలో ఉన్న ఉద్యమ నిర్మాణాన్ని సమీక్షించుకోవడానికి ఏప్రిల్ 13న వైరా పట్టణంలో ప్రథమ మహాసభ జరగబోతున్న కావున దీనికి అన్ని అనుబంధ కార్మిక సంఘల నాయకులు కార్యకర్తలు అధికల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి మరొకసారి పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ సమావేశంలో టియుసిఐ ఖమ్మం నగర కమిటీ కార్యదర్శి కే శ్రీనివాస్ నాయకులు బొమ్మ కంటి రమేష్ కిన్నెర నారాయణ దున్న గురవయ్య ఎన్ శ్రీను కావూరి శ్రీను లచ్చయ్య రాము అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీలపై దాడులు అమానుషమైన చర్య



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 3:** తూర్పు మధ్యభారతంలో ఖనిజ సంపదను అదానీ, అంబానీలు దోచుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసీలు చేస్తున్న పోరాటాన్ని అణిచివేయడానికి వారిపై జరుగుతున్న మారణకాండను పార్టీలకు అతీతంగా ప్రజలు ఖండించాలని న్యూ డెమోక్రసి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జడ సత్యనారాయణ కోరారు. ఈ సంఘటనలపై న్యూ డెమోక్రసి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్లను గురువారం గార్ల పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఏడాది ఆరంభం నుంచి నేటి వరకు 400 మంది ఆదివాసీలను వారికి మద్దతిస్తున్న నక్సలైట్లను క్రూరంగా హత్య చేస్తున్నారని ఆరోపించారు. ఇందులో 380 మంది ఆదివాసీలేనని, ఖనిజ సంపదను అడ్డుకున్నందుకు ఈ మూలవాసులను హత్య చేస్తున్నారన్నారు ఛత్తీస్గఢ్, జార?ండ్, ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్ ప్రాంతంలో ప్రజలపై మారణకాండ కొనసాగుతుందని దీన్ని వెంటనే నిలపాలని డిమాండ్ చేశారు. ఛత్తీస్గఢ్ ప్రాంతంలో 88రకాల ఖనిజ సంపద ఉందని,ఈ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి అమిత్ షా మార్చి 2026 నాటికి మావోయిస్టు రహిత దేశాన్ని ఏర్పాటు చేస్తానని డెడ్ లైన్ విధించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సక్రు, మనోహర్, గౌని మల్లేష్, రాందాస్, మాన్య, శంకర్, చిన్న, బజారయ్యా, శ్రీరాములు, బావూ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం

**■ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి**





**పరిగి,ఏప్రిల్ 3 (నవభూమి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని దోమ మండల పరిధిలో ని బొంపల్లి, దిర్సంపల్లి గ్రామాలలో గురువారం స్థానిక నాయకులతో కలిసి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మ గౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థలో నాణ్యత లేని దొడ్డు బియ్యం ఇవ్వడంతో ప్రజలు వాటిని పెద్దగా ఉపయోగించుకోలేదని, బియ్యం తీసుకున్న వెంటనే పక్క దుకాణాల్లో అమ్ముకున్న పరిస్థితి ఉండడంతో ఉచిత బియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఎగుమతి చేశారన్నారు.ఈ సమస్యకు పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం అందిస్తోందని చెప్పారు.రేషన్ ద్వారా తీసుకున్న బియ్యాన్ని ప్రజలు ఉపయోగించుకుంటే అక్రమ రవాణాను పూర్తిగా అరికట్ట వచ్చాన్నారు.పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం యువత ఉపాధి కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే ఈ దరఖాస్తు గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 3,నవభూమి ప్రతినిధి:** జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి పాఠశాలలో పీఎం శ్రీ పథకం ఆధ్వర్యంలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హిందీ స్కూల్ అసిస్టెంట్ తాక్కెళ్లపల్లి వీరభద్రం సమర్ధవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. హర్యానా రాష్ట్ర సంస్కృతి, ఆహారపద్ధతులు, భాషను పరిచయం చేయడం జరిగింది. హర్యానా వంటకాల ప్రదర్శనతో పాటు, హర్యానా భాషలో కొన్ని పదాలు, వాక్యాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీ. ఉప్పలయ్య, ఎమ్.డీ. సోహెన్ బీ, ఆర్. శ్రీధర్ రెడ్డి, కె. శ్రీనివాసరావు, ఏ. సతీష్ కుమార్, సోమేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ- ఖమ్మం రూరల్ మండలాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 3:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తరుణిహాట్ లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు, కస్నాతండా గ్రామాలలో బీటీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అలాగే కాచిరాజుగూడెం, ఎం.వి.పాలెం, వాల్యా తండా గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. కార్య క్రమాలలో వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలుపాల్గొన్నారు.











# ఆది దంపతులను వధూవరులుగా అలంకరణ, ఘనంగా ఎదుర్కోళ్ల ఉత్సవం







**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 3:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఆదిదంపతులను వధూవరులుగా అలంకరించారు.కలియుగ ప్రత్యక్ష దైవం కల్యాణ దాముడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు నేడు కళ్యాణమూర్తి వరుడుగా,లోక పావనీలు అయిన శ్రీఅలివేలుమంగా పద్మావతి అమ్మ వార్లను పెళ్లి కుమార్తెలు గా అలంకరించారు.ఆదిదంపతులు వధూవరులుగా ఉన్న అలంకరణను చూసి భక్తులు తన్మయత్వం చెందరు. ఆలయంలో ప్రాతఃకాలము సుప్రభాత సేవ,సహస్రనామార్చన వంటి నిత్య కార్యక్రమములతో పాటు యజ్ఞశాల యందు ఆవాహిత దేవత హెూమములు, అనుష్టానములు,గోపూజ,వంటి వైదిక ప్రక్రియలు ఘనంగా నిర్వహించారు. శ్రీవారి ఉత్సవములో ప్రత్యేకంగా గత నాలుగు రోజులుగా విశేష కార్యసిద్ధికి, నూతన సంవత్సరము అందరికీ సకల శుభాలు కలుగజేయాలననే ఆకాంక్షతో ఋగ్వేద హవనం,సప్తాహ్నికంగా దీక్షతో ఆలయ వేద పండితులు విజయ కృష్ణ, సాయి అభిలాష్శర్మలు నిర్వహిస్తున్నారు. రాత్రి 7.30 నిమిషాలకు వేడుకగా శ్రీ వేంకటేశ్వరస్వామివారి "స్నాతకం"క్రతు వు జరిపారు.అనంతరం శ్రీ వకుళమాత స్టేడియంనిర్మాణదాత తుళ్లూరు కోటేశ్వర రావు నిర్మలకుమారి దంపతులు అర్చకు లు,భక్తులు,గ్రామస్తులు ఆధ్వర్యంలో "ఎదుర్కోలు ఉత్సవం" ఘనంగా నిర్వహించారు. స్వామివారి,అమ్మవార్ల గోత్ర ప్రవరలు, గుణగణములు, లీలా వైభవములను వర్ణిస్తూ అర్చకులు,వేద పండితులు చేసిన పరిచయ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. స్వామివార్ల తరపున పెండ్లి పెద్దలుగా ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు మురళి మోహన్ శర్మ,వేద పండితులు సాయి అభిలాష్ వ్యవహరించినారు. అమ్మవార్ల తరపున వేద పండితులు విజయ కృష్ణ, అర్చకులు కాసులనాటి రామకృష్ణశాస్త్రి,మారుతి రఘురామకృష్ణ, మారుతి వెంకటరమణ వ్యవహరించరు. బ్రహ్మగా శ్రీ పురాణం రవికుమార్ శర్మ ఇద్దరి తరపున మాట్లాడుకున్న మాటలను భక్తులకు అర్ధమయ్యే రీతిలో వివరించారు.స్వామివార్ల లీలావైభవం వర్ణించే క్రమంలో ఇరువర్గములు మధ్య సంవాదం,చర్చ ఆధ్యాంతం ఉత్సాహ భరితముగా,హాస్య భరితముగా సాగినది. వీక్షించినభక్తులు ఆనంద పరవశులైనారు. స్వామివారికి అమ్మవార్లకు కోటేశ్వరరావు నిర్మల కుమారిదంపతులు పట్టు వస్త్రము లు సమర్పించారు.స్వామివారినిదర్శించు కున్నభక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయకార్య నిర్వహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు,ధర్మకర్త ఉప్పలశ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు కె విజయ కుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు మురళీమోహన్ శర్మ,అర్చకులు రాజీవ్ శర్మ,ఆలయ వేద పండితులు,అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికలకు సిద్ధం కావాలి

- బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి మీసాల చంద్రయ్య, జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్





**మెదక్ ప్రతినిధి నవభూమి-** త్వరలో రాబోయే సంస్థాగత ఎన్నికలకి ప్రతి ఒక్కరు బూత్ స్థాయి నుండి మండల పార్టీ శ్రేణులు బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి మీసాల చంద్రయ్య పిలుపునిచ్చారు. గురువారం మాజీ ప్రధానిఅటల్ బిహారీ వాజిపేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి మీసాల చంద్రయ్య హాజరై వాజిపేయి జీవిత చరిత్ర సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 14న రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి గ్రామ, మండల, పట్టణ కేంద్రాలలో విగ్రహాన్ని శుభ్రం చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. దళిత వాడల్లో ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేయాలని కోరారు. అలాగే త్వరలో సంస్థాగత ఎన్నికలు జరిగే అవకాశం ఉందని కావున పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే గ్రామాల్లో పార్టీ అందించే సంక్షేమ పథకాలు అమలు అవుతున్న విషయాలను ప్రజలకు తెలిసేలా ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త తమ నివాస గృహాల పై పార్టీ జెండాలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రతి బూతు లో అధ్యక్షులు పార్టీ జెండాలు ఎగరవేయల ని పేర్కొన్నారు. అంతకు ముందు మాజీ ప్రధాని అటల్ బిహారి వాజిపేయి హయం లో పార్టీలో పనిచేసిన జిల్లా నాయకులను శాలువల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.